క్లుప్తంగా

భేరీలు, గజ్జెలు బహూకరణ


యాదవులకు భేరీలు, గజ్జెలు బహూకరిస్తున్న దాత గాజుల తిర్మల్‌రావు

నూతనకల్ : ఆత్మకూర్(ఎస్) మండలం పాత ర్లపహాడ్ గ్రామంలో నిర్వహించే గంగాదేవి జాతర సందర్భంగా మండల పరిధిలోని యడవెల్లి గ్రామ యాదవులకు బీఆర్ఎస్ నాయకుడు గాజుల తిర్మల్‌రావు ఆదివారం భేరీలు, గజ్జెలు బహూకరించారు. యాదవ కులస్తుల సమక్షంలో 60జతల కాళ్లగజ్జెలు, రెండు భేరీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వేల్పుల నరేష్, తూముల వెంకటేశ్వర్‌రావు, బొడ్డు వెంకన్న, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

కంటి అద్దాల పంపిణీ


అద్దాలు పంపిణీ చేస్తున్న ఏఎన్ఎం సరస్వతి

అర్వపల్లి : కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలు చేయించుకున్న వారికి మంజూరైన కంటి అద్దాలను ఆదివారం కోడూరు గ్రామంలోని పల్లెదవాఖానలో ఏఎన్ఎం అనంతుల సరస్వతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు తండు నాగమ్మ, యల్లమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ పట్టణ నూతన కమిటీ ఎన్నిక

దురాజ్‌పల్లి : జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ఏఐవైఎఫ్ ద్వితీయ మహాసభలో ఆ సంఘం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బూర సైదులు, ప్రధాన కార్యదర్శిగా బిపి.నరేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా హరి, తాళ్ల సైదులు, సహాయ కార్యదర్శులుగా నిమ్మల శేఖర్, ఐతగాని కామేష్, కోశాధికారిగా యడవెల్లి శ్రీకాంత్, కమిటీ సభ్యులుగా కప్పల రాము, దిండుగల సురేష్, డి.నాగరాజు, సుమన్, వడ్డే వెంకటయ్య, వాడపల్లి గోపి ఎన్నికయ్యారు.

మల్లన్న దేవుడి పండుగ


గంపలతో ఊరేగింపుగా వెళ్తున్న భక్తులు

నాగారం : వర్ధమానుకోట గ్రామంలో యాదవులు ఆదివారం మల్లన్న దేవుడి పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు గంపలతో ఊరేగింపుగా వెళ్లి స్వామి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే బోనాలతో నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ బోయిని శోభలింగమల్లు, ఎంపీటీసీ ఈరేటి స్వప్న అంజయ్య, బండగొర్ల ఎల్లయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' చట్టాన్ని రద్దు చేయాలని చూస్తున్న మోదీ

మునగాల : యూపీఏ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఉపాధిహామీ చట్టాన్ని ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ ప్రభుత్వం రద్దు చేయాలని ప్రయత్నిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు ఆరోపించారు. ఆదివారం మండలంలోని కృష్ణానగర్ గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి పనుల ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో కుదిస్తుందని విమర్శించారు. చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు దోచిపెడుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం చట్టంలో తీసుకువచ్చిన సవరణల ఫలితంగా క్షేత్రస్థాయిలో కూలీలు పలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏటా రూ.లక్షా50వేల కోట్లు కేటాయించాల్సింది పోయి ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ.65వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. సంవత్సరానికి 200రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ.600కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరె.రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కిన్నెర వెంకన్న, లక్ష్మమ్మ, దాసరి శ్రీను తదితరులు ఉన్నారు.

గీత కార్మికుడికి నివాళి

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయికి చెందిన గీత కార్మికుడు వట్టికూటి శ్రీను శనివారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. దీంతో ఆదివారం ఆయన మృతదేహాన్ని గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంపెట ఉపేందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా వెంటనే వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, బాలె బోయిన వెంకయ్య, కొండలు, వీరబాబు, ఉపేందర్, శ్రీను, శ్రీరాములు ఉన్నారు.

పరిహారం కోసం పడిగాపులు

- అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు
- ఎకరాకు రూ.10 వేల చొప్పున సహాయం అందజేస్తామన్న ప్రభుత్వం
- ఆశగా ఎదురు చూస్తున్న రైతులు


మద్దిరాల మండలం మల్రికుంటతండాలో దెబ్బతిన్న మిర్చి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి


తాటిపాముల గ్రామంలో వడగళ్ల వానకు దెబ్బతిన్న వరి చేను

తిరుమలగిరి : అకాల వర్షాలకు పంటలు దెబ్బతినడంతో రైతులు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారు. దెబ్బతిన్న పంటలను పరిశీలించిన అధికారులు నష్టపరిహారం అందిస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా పరిహారం రాకపోవడంతో రైతులకు ఎదురుచూపులు తప్పడంలేదు. తుంగతుర్తి నియోజకవర్గంలో మార్చి 18వ తేదీ రాత్రిన తిరుమలగిరి, తుంగతుర్తి మండలాల్లో భారీ వడగండ్ల వర్షం వచ్చింది. దీంతో వరి, మిర్చి, మామిడి, ఇతర పంటలు 14,429 ఎకరాల్లో దెబ్బతిన్నాయి. ఏప్రిల్ 22వ తేదీ రాత్రి, అర్వపల్లి మండలంలో 6 వేల ఎకరాలలో, నాగారం మండలంలో 2432 ఎకరాలలో పంటలు దెబ్బతిన్నట్లు అధికారులు అంచనాకు వచ్చారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించి జిల్లా వ్యవసాయ అధికారులకు పంపించారు. దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.10 వేల ఆర్థికసాయం చేస్తానని సీఎం ప్రకటించారు. కానీ రెండు నెలలు కావస్తున్నా పరిహారం అందకపోవడంతో రైతులు నష్టపరిహారం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు.

దెబ్బతిన్న పంటలు..

తుంగతుర్తి నియోజకవర్గంలో అకాల వర్షానికి, వడగండ్ల వర్షానికి పెద్ద ఎత్తున వరి, మొక్క జొన్న, మామిడి, మిర్చి పంట దెబ్బతిన్నది. వరి పంటలో 70 నుంచి 80 శాతం గింజలు మొత్తం రాలిపోయాయి. భారీ ఈదురు గాలులకు మామిడి తోటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కాయలన్నీ నేల రాలాయి. కూరగాయల తోటలకు కూడా నష్టం వాటిల్లిందని రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. నియోజకవర్గంలో రెండు విడతల్లో వర్షాల వల్ల భారీ మొత్తంలో పంట నష్టం జరగడంతో రైతులు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన విధంగా ఎకరాకు రూ.10 వేలు వస్తాయని భావిస్తున్నారు. రైతుల వివరాలను కమిషనరేట్‌కు పంపించామని, త్వరలోనే నష్ట పరిహారం అందుతుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

పంటలు దెబ్బతిన్నాయి



ఏడు ఎకరాల్లో మామిడి, 8 ఎకరాల్లో వరి పంట పూర్తిగా దెబ్బతిన్నది. ఇదివరకు ఎన్నడూ లేని విధంగా భారీ ఈదురు గాలులకు మామిడి కాయలు మొత్తం రాలిపోయాయి. ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలి.

– సోమయ్య, జలాల్‌పురం

పది ఎకరాల్లో నష్టం వాటిల్లింది



ఈ సంవత్సరం పది ఎకరాల్లో వరి పంట సాగు చేశాను. పంట దిగుబడి బాగా వస్తుందని అనుకున్నాను. తీరా పంట చేతికి వచ్చే సమయంలో వడగళ్ల వర్షానికి వడ్లు మొత్తం నేల రాలాయి. ఎకరాకు రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టాను.

– అయిలయ్య, తాటిపాముల

ప్రభుత్వం ఆదుకోవాలి

రెండు ఎకరాల్లో మిర్చి సాగు చేశాను. తీరా పంట చేతికి వచ్చే సమయంలో వడగళ్ల వర్షం కురియడంతో పంట మొత్తం నేల కొరిగింది. దీంతో కాయ చేతికి వచ్చే దశలోనే చెడిపోయాయి. ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలి.

– వెంకన్న, రైతు, తాటిపాముల

గ్రామ ముఖద్వారానికి శంకుస్థాపన


లింగాల ముఖద్వారానికి శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని లింగాల గ్రామంలో గ్రామానికి చెందిన దాచేపల్లి పెద్ద వెంకయ్య –లింగమ్మ జ్ఞాపకార్థం కుమారుడు దాచేపల్లి సుధాకర్–స్వరూపరాణిలు ఏర్పాటు చేసిన శ్రీ జడల పార్వతి రామలింగేశ్వర స్వామి ముఖద్వారానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, వైస్ ఎంపీపీ గార్లపాటి సింగారెడ్డి, సర్పంచ్ మామిడి వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, నల్లపు శ్రీనివాస్, గార్లపాటి స్వర్ణ, రణపంగ దుర్గయ్య, నర్సయ్య, యేసురాజు దుర్గయ్య, మహబూబ్‌అలీ, సైదులు, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ


ఆత్మకూరులో నాగమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన మండల పరిధిలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఆత్మకూర్ (ఎస్) గ్రామానికి చెందిన గునగంటి నాగమ్మ మృతదేహాలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆదివారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, ఆత్మకూర్(ఎస్) సర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి తదితరులు ఉన్నారు.

బూత్ ఇన్‌చార్జ్‌ల సమావేశం

మద్దిరాల : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ మాట్లాడారు. ఈ నెల 15, 16, 17 తేదీల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్‌స్థాయి సమావేశాలను నిర్వహించి ప్రతి 100 మందికి ఒక బూత్ ఇన్‌చార్జ్‌ని నియమించాలని కోరారు. మండలంలోని గ్రామాలకు ఆరుగురు మండల నాయకులను పర్యవేక్షకులుగా నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ జిల్లా డైరెక్టర్ దుగ్యాల రవీందర్‌రావు, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్ రెడ్డి, మల్లు కళింగారెడ్డి, జిలకర్ర చంద్రమౌళి, సూరినేని తిరుమలరావు, వడ్లాణం మధుసూదన్, బద్దం సంజీవరెడ్డి, నవిలా మల్సూర్ పాల్గొన్నారు.

భక్తిభావం పెంపొందించుకోవాలి


దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, నాయకులు

నూతనకల్ : సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. ఆదివారం సోమ్లాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని తేజాతండా, కాల్‌బీక్యా తండా పరిధిలో నిర్వహించిన దుర్గాదేవి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొని మానసిక ప్రశాంతత పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, సర్పంచ్ గుగులోతు శంకర్‌నాయక్, సురేందర్‌నాయక్, మున్నా మల్లయ్య, కనకటి వెంకన్న, చూడి లింగారెడ్డి, పన్నాల మల్లారెడ్డి, బత్తుల సాయిలుగౌడ్, పన్నాల సైదిరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి సీఎం కప్ క్రీడా పోటీలు


సూర్యాపేట రూరల్ : టేకుమట్లలో క్రీడా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం నుంచి ఈ నెల 17 వరకు సీఎం కప్ క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ కతురోజు ఉమేష్, ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. ఆదివారం జెడ్పీహెచ్ఎస్‌లో క్రీడల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడారు. 100, 400 మీటర్ల పరుగు పందెం, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని, ఆసక్తి కలిగిన వారు ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శుల వద్ద పేర్లు నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొనాలని కోరారు.

క్రీడలను విజయవంతం చేయాలి

సూర్యాపేట రూరల్ : నేటి నుంచి మూడు రోజుల పాటు జరిగే సీఎం కేసీఆర్ కప్ టోర్నమెంట్ పోటీలను విజయవంతం చేయాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం పిలుపునిచ్చారు. ఆదివారం టేకుమట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో క్రీడా స్థలాన్ని పరిశీలించి మాట్లాడారు. 16 నుంచి 36 సంవత్సరాలలోపు యువకులు క్రీడల్లో పాల్గొనాలని, క్రీడాకారులు ఆధార్‌కార్డు జిరాక్స్‌తో రావాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదు


అనంతారం పీఏసీఎస్ కార్యాలయం ఎదుట ధర్నాలో మాట్లాడుతున్న పటేల్ రమేష్‌రెడ్డి

పెన్‌పహాడ్ : తేమ పేరుతో ధాన్యం తూకంలో రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదివారం అనంతారం గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం ఎదుట రైతులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మిల్లర్లు, పీఏసీఎస్ నిర్వాహకులు కుమ్మక్కై క్వింటాకు 5కేజీల తరుగు తీయడం దారుణమన్నారు. తడిసిన, రంగుమారిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల పక్షాన పోరాడేది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, గోదాల రంగారెడ్డి, మామిడి శ్రీనివాస్, ఎంపీటీసీ గద్దల నాగరాజు, మామిడి మైసయ్య, బెల్లంకొండ శ్రీరాములు, మండలి పిచ్చయ్య, మామిడి రవి, సామ రంగారెడ్డి, గద్దల శేఖర్ పాల్గొన్నారు.

జన్ను వర్ధంతి సభ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నూతనకల్ : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జలగం జనార్దన్(జన్ను) వర్ధంతి సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. ఆదివారం నూతనకల్ మండల కేంద్రంలో వర్ధంతి సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆత్మకూర్(ఎస్)మండలం ఏపూర్ గ్రామంలో ఈ నెల 25న నిర్వహించే వర్ధంతి సభకు ప్రజాస్వామ్యవాదులు, విప్లవ ఉద్యమకారులు హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ నాయకులు ముసుకు వెంకట్‌రెడ్డి, ఐఎఫ్ టీయూ జిల్లా కమిటీ సభ్యుడు సామ నర్సిరెడ్డి, పిడమర్తి భరత్, గడ్డం పాపయ్య, కూసు వెంకన్న, చీమల మల్లయ్య, శ్రీరాములు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మాతృమూర్తులకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్ రత్నాకర్

నాగారం : అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో ఆదివారం పాస్టర్ జి.రత్నాకర్ దాతల సహకారంతో మాతృమూర్తులకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మమకారానికి ప్రతిరూపం అమ్మని, అమ్మ ప్రేమ అనంతమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ లాజర్, కర్నే మాణిక్యం , పెరుమళ్ల జాన్‌వెస్లీ, నీరుడు జోసెఫ్, ఏరు జోసెఫ్, గోరంట్ల లక్ష్మయ్య, చిలుకూరి కిరణ్, ప్రకాశ్, కళమ్మ, జయమ్మ, మరియమ్మ, యాదమ్మ, ధనమ్మ, వసంత, శ్రీలత, కవిత, కృప, గీత, స్వరూప, పరిమళ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులు

కోదాడరూరల్ : సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించడంతో ఆదివారం కోదాడ జేపీఎస్, ఓపీఎస్‌లు విధుల్లో చేరారు. ఈ మేరకు విధుల్లో చేరుతున్నట్లు ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు కోలా వెంకటనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వంపై నమ్మకంతో, సంఘం నాయకుల ఆదేశాల మేరకు విధుల్లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అవినాష్, బాలరాజు, నాగలక్ష్మి, కావ్య, స్వాతి, జీవిత ఉన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు


భానుపురి : సంతోషిమాత ఆలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు


భానుపురి : వేంకటేశ్వరస్వామి ఆలయంలో వేడుకలకు హాజరైన భక్తులు


తిరుమలగిరిలో ర్యాలీలో పాల్గొన్న భక్తులు


సూర్యాపేట రూరల్ : ప్రత్యేక పూజలు చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు


భానుపురి : సూర్యాపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు

భానుపురి : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలోని ఆంజనేయస్వామి వారికి ఆదివారం పంచామృతాలతో తిరుమంజన స్నపనం(అభిషేకం) నిర్వహించారు. నాగవల్లి దళఅర్చన, వడమాల విశేష అర్చనలు చేపట్టారు. వేడుకల్లో నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

సంతోషి మాత దేవాలయంలో..

శ్రీసంతోషిమాత దేవాలయంలోని శ్రీ క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారికి హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. వేడుకల్లో దేవాలయ అర్చకుడు బట్టారం వంశీకృష్ణ శర్మ, దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, పాలవరపు రామమూర్తి, సోమ శ్రీశైలం, బ్రహ్మండ్లపల్లి దేవిదత్తు, దేవరశెట్టి సోమయ్య, యామ వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో..

హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయం నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రామ భక్తులు, హనుమాన్ భక్తులతో పాటు వివిధ క్షేత్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి బైరు విజయ్‌కృష్ణ, ఐనాపురం శ్రీనివాస్, సలిగంటి వీరేంద్ర, తుక్కాని మన్మథరెడ్డి, చలమల్ల నర్సింహ, గజ్జెల వెంకట్ రెడ్డి, ఎండీ అబీద్, అర్రూరి శివ, పందిరి రాంరెడ్డి, పోకల రాములు, వెన్న శశిధర్ రెడ్డి, నాగవెల్లి దశరథ, పర్వతం సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని తిరుమలగిరిలో ఆదివారం భక్తులు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాత గ్రామం నుంచి స్థానిక తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి వెంకటేశ్వర్లు, అశోక్, రమేష్, నరేష్, వెంకట్‌రెడ్డి, భాస్కర్, రమేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : ఆయా గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్లతండాలోని శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోతు స్వప్ననాగరాజు, ఎంపీటీసీ వాంకుడోతు బాలాజీ, పీఏసీఎస్ డైరెక్టర్ శంకర్ నాయక్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు సేవానాయక్, చంద్రునాయక్, భక్తులు పాల్గొన్నారు.

నాగారం : మండలంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగారంబంగ్లా ఆవాసం విజయనగర్ కాలనీ, వర్ధమానుకోటలోనిలోని భక్తాంజనేయ స్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, గుంటకండ్ల రామచంద్రారెడ్డి, వైస్ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, గుంటకండ్ల పిచ్చిరెడ్డి, నర్సింహారెడ్డి, మంజుల, కోట సోమలింగం పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి ఆలయం, రామాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాటూరి రామాచార్యులు, ఆయల కమిటీ చైర్మన్ ముత్యాల వెంకన్న, పెద బోయిన అజయ్, అనిల్, వెంకన్న పాల్గొన్నారు.

చివ్వెంల : ఉండ్రుగొండ గిరిదుర్గంలోని శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి తీర్థ గోష్టి, రుత్విక్ సన్మానం, పంచామృత స్నానం, సింధూలేపనం, నాగవల్లి దళార్చన, అష్టోత్తరశత శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

అర్వపల్లి : తిమ్మాపురంలోని సూర్యక్షేత్ర ఆవరణలో గల కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయం, జాజిరెడ్డి గూడెంలోని ఆంజనేయస్వామి దేవాలయం తోపాటు వివిధ గ్రామాల ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యసిద్ధి వీరహనుమాన్ దేవాలయంలో జయంతి వేడుకలు జరిపిన అనంతరం శ్రీరామకోటి స్థూపం వద్ద శ్రీరాములవారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు కాకులారపు జనార్దన్ రెడ్డి, కర్నాటి నాగేశ్వర్‌రావు, గుండా శ్రీనివాస్‌లు, దేవరశెట్టి వెంకటేశ్వర్లు, గుండా ప్రభాకర్, గుండా రమేష్, జైపాల్‌రెడ్డి, వేదపండితుడు మార్తి శ్రీనివాస శర్మ, వీరహనుమాన్ ఆలయ అర్చకుడు శ్రీనివాస్‌శర్మ, భక్తులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : చీదెళ్ల గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారు జామునే స్నానాలు ఆచరించి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షుడు గుర్రం అమృతారెడ్డి, పోతుగంటి మల్లికార్జున్, మోదుగు నర్సిరెడ్డి, వెన్న గోపిరెడ్డి, ఆవుల అంజయ్య, కీర్తి వెంకట్రావుగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మడ్డి అంజిబాబు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న భక్తులు


అర్వపల్లి : శ్రీరాములవారి కల్యాణం..


చివ్వెంల : పూజలు నిర్వహిస్తున్న పండితులు


పెన్‌పహాడ్ : చీదెళ్లలో అన్నదానం..


మద్దిరాల : చిన్ననెమిలలో..


నాగారం : విజయ్‌నగర్ కాలనీలోని భక్తాంజనేయ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

అర్వపల్లి : కర్ణాటక శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి, ఆదివారం బొల్లంపల్లి, తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం తదితర గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో బొల్లంపల్లి ఉపసర్పంచ్ కేసాని రామనర్సయ్య, పాలసంఘం చైర్మన్ అరుణ, వేములకొండ ఉప్పలయ్య, రాహుల్, బొల్లం వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, సంతు, ఉజిత్, సైదులు, శంకర్, మహేష్, గంగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 136 స్థానాల్లో గెలుపొంది అధికారంలోకి రావడం పట్ల కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆదివారం మండల పరిధిలోని ఫణిగిరిలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు నాతి వీరమల్లు గౌడ్, రాంరెడ్డి, బత్తుల కర్ణాకర్, రావుల సత్తయ్య, వల్లాల భాను, రవి, అవిలయ్య, రావుల లింగయ్య, మంజుల, వెంకన్న, సంపతి యాకయ్య, లక్ష్మీకాంత్, బాలు, వెంకన్న, రాకేష్, మహేష్ పాల్గొన్నారు.

నీటి ఎద్దడిని నివారించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గోపాలపురంలో గల ఎస్సీ కాలనీవాసులకు వారం రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో తాగునీటి బోరు లేకపోవడం, నీటి వసతులు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడంలో సైతం పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపించారు. అధికారులు తక్షణమే కాలనీవాసుల తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.